



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 15, ఫిబ్రవరి 2026





# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్

ఖమ్మం, సూర్య బ్యూరో : మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు.

- 10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం
- 70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు
- శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం!

2 లో..

# కార్పొరేషన్ ఎన్నికలలో మాజీ కౌన్సిలర్లదే హవా

- 13 మంది కార్పొరేటర్లుగా ఎన్నిక
- ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న మాజీ లకు మరోసారి అవకాశం
- గెలుపే లక్ష్యంగా మాజీ కౌన్సిలరల కృషి ఫలితం గెలుపు.



కంభంపాటి దుర్గాప్రసాద్ | రావి రాంబాబు | బండి నరసింహారావు | దర్గయ్య | సాహెరా బేగం | మునిగడప పద్మ | కూరపాటి సుధాకరరావు | బోయిన విజయ్ | కనుకుంట్ల శ్రీనివాస్ | మసూద్ జయంత్ | తలుగు శాంత | భీమ శ్రీవల్లి | వేల్పుల వీరమ్మ

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో మాజీ కౌన్సిలర్ల హవా కొనసాగింది. నోటిఫైడ్ ఏరియా కమిటీగా ఉన్న కొత్తగూడెం పట్టణం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం నాలుగు సార్లు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల అభ్యర్థులుగా పోటీ చేసి విజయం సాధించడం జరిగింది. కార్పొరేషన్ ఎన్నికలకు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 13 మంది మాజీ కౌన్సిలర్లు గతంలో ఒక్కొక్కరు రెండుసార్లు, మరి కొంతమంది మూడుసార్లు, నాలుగు సార్లు గెలుపొందిన దాఖలాలు ఉన్నాయి.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు పూర్వ విద్యార్థుల వితరణ

కార్యక్రమానికి అతిధి గా హాజరై న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుండాల కృష్ణ



2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో : ఖమ్మం నగరంలోని గుట్టల బజార్ ప్రాంతంలో గల మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు ఆపాఠశాల లో విద్యనభ్యసించిన 1982 బ్యాచ్ విద్యార్థులు 50 కుర్చీలను వితరణ గావించారు.దీనితో పాటు ప్రస్తుత విద్యా సంవత్సరం లో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, స్కేళ్ళు,పెన్నులు, పెన్సిల్లతో పాటు పరీక్ష సామాగ్రి అందజేశారు.

# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా :** శీనన్న అడ్డాలో తిరుగులేని హవా!
తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.
**ఏదులాపురం :** 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు.
కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.
కల్లూరు & సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు.
**ఇల్లందు&అశ్వారావుపేట :** ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.
ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!
రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్ధలు కొట్టారు.
**భూపాలపల్లి :** అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు.
పరకాల & స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.
గణాంకాలే సాక్ష్యం : 249 వార్డుల ప్రచారం.. 174 స్థానాల్లో విజయం!
మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని తిలకించండి

**– ఆలయ సీనియర్ ధర్మకర్తలు శంకర్ లాల్ చౌరసియా, రాజేందర్**






ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు పట్టణ కూరగాయల మార్కెట్ వద్ద గల శివాలయంలో ఆదివారం రాత్రి జరగనున్న శ్రీ కాశీ విశ్వేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ తిలకించాలని ఆలయ సీనియర్ ధర్మకర్తలు ఆలయ నిర్మాత దమ్మిలాల్ శివ లింగమ్మ ల మనవళు శంకర్ లాల్ చౌరస్య, అతని సోదరుడు రాజేందర్ తెలిపారు. పురాతన కాలం నుండి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, సాయంత్రం స్వామివారి ఊరేగింపు అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమ నిర్వహించడం జరుగుతున్నదని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా జరుపబడుననీ తెలిపారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని తిలకించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కాగలరనీ వారు కోరారు.

## ప్రతిభవంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం



**–కొత్తగూడెం 2 టౌన్ సీఐ డి. ప్రతాప్**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణానికి చెందిన యువ క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీఎం కప్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక కావడం జిల్లా క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచింది. త్రీ ఇంక్లైన్, ధన్బాద్, గ్రామపంచాయతీ ప్రాంతాలకు చెందిన కే. లిఖిత్ చరణ్, వి. సాయి శృతి, వి. శరణ్యలు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఇటీవల కొత్తగూడెంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఈ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు.కే. లిఖిత్ చరణ్, 48 కేజీల విభాగంలో ,వి. సాయి శృతి, 62 కేజీల విభాగంలో, వి. శరణ్య, 46 కేజీల విభాగంలో స్వర్ణ పతకాలు సాధించడం ద్వారా జిల్లా జట్టులో స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కొత్తగూడెం 2 టౌన్ సీఐ డి. ప్రతాప్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి జిల్లా కీర్తిని మరింత పెంచాలని ఆకాంక్షిస్తున్నాం. చదువుతో పాటు క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి చూపాలి. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మా వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ. ఆదినారాయణ, జాతీయ రెజ్లింగ్ క్రీడాకారిణి పి. నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో మాజీ కౌన్సిలర్లదే హవా

కార్పొరేషన్ కు ఐదోసారి జరిగిన ఎన్నికల్లో తమకున్న మంచితనంతో పాటు సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు వారిని ఎన్నికల బరిలో నిలిపారు. ఆయా రాజకీయ పార్టీల నాయకుల లక్ష్యానికి అనుగుణంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పనిచేసే ఫలితాన్ని సాధించారు. ఈ క్రమంలో 51వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కంభంపాటి దుర్గాప్రసాద్, 59వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ వైస్ చైర్మన్ రావి రాంబాబు,53వ డివిజన్ సిపిఐ అభ్యర్థిగా బండి నరసింహారావు, 30వ డివిజన్ సిపిఐ అభ్యర్థిగా దర్గయ్య, అలాగే 57 డివిజన్ సిపిఐ అభ్యర్థిగా సాహెరా బేగం, 16వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా మునిగడప పద్మ,14వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా కూరపాటి సుధాకరరావు రాజు, 49వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా బోయిన విజయ్ 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కనుకుంట్ల శ్రీనివాస్ ( కేకే),64 వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మసూద్ జయంత్,13వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా తలుగు శాంత గెలుపొందారు.అంతేగాక 67 డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భీమ శ్రీవల్లి ఎన్నికల బరిలో నిలిచారు. 10వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా వేల్పుల వీరమ్మ, విజయం సాధించి ప్రజల్లో వారికున్న అభిమానాన్ని చాటుకోవడం జరిగింది.అంతేగాక మరి కొంతమంది మాజీ కౌన్సిలర్లు వేరువేరు పార్టీల నుంచి పోటీ చేసి ఓటమిపాలేని విషయం కూడా పాఠకులకు విధితమే. ఏది ఏమైనా కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో మాజీ కౌన్సిలర్లకు సైతం మరోసారి ఓటర్లు పట్టం కట్టారు.ఎన్నికలకు ఇప్పటివరకు దూరంగా ఉన్న అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలో దిగి తమ సత్తా చాటుకుని విజయం సాధించారు.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు పూర్వ విద్యార్థుల వితరణ



ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్ కు,పరీక్ష సామాగ్రి ని విద్యార్థుల కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం పాఠశాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని తెలిపారు.దీనిలో భాగంగానే ఇప్పటికే సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.భవిష్యత్ లోనూ దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు.కుర్చీల వితరణకు,పరీక్ష సామాగ్రి అందజేతకు అన్నివిధాల సహకరించిన వారికి ఆయన ఈసందర్భంగా కృత్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ ఇదే తరహాలో సహాయ,సహకారాలు అందించాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ పాల్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పాటుపడటం,విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయటం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం కు,పూర్వ విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు థామస్,రవి,పూర్వ విద్యార్థులు బాల శౌరీ,బీవీ.రామారావు,గుడ్ల శ్రీనివాస్, పీవిజి. మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**-తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- హైదరాబాద్ అత్తాపూర్ లో న్యాయవాది మహమ్మద్ ఖదీర్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగి,ఎంతమంది న్యాయవాదులు చనిపోయిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు. 15రోజుల వ్యవధిలో రాష్ట్రంలో ఇద్దరు న్యాయవాదులు హత్యకు గురికావడం హేయమన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడులుగా అభివర్ణించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని,హోమ్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాంతి భద్రతల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రేడియో కేంద్రం ఆధ్వర్యంలో గాదె నర్సిరెడ్డి సన్మానం



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తమ ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం స్టేషన్ ప్రతినిధులు, కొలిపాక శంకరరావు, కెవికె టీ భరత్ ,డీఈఓ బాబు రావు,పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రతిభ కనబరిచిన గాదె నర్సిరెడ్డి వ్యవసాయంపై అపారమైన అభిరుచి, కృషి, పట్టుదలతో ఎదిగిన ఆదర్శ రైతు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తూ మంచి దిగుబడులు సాధిస్తూ ఇతర రైతులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని తెలిపారు. పంటల ఎంపిక నుంచి మార్కెట్ వరకు ప్రతి దశలో శ్రద్ధ చూపుతూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని తన పనితీరుతో నిరూపించారు. గ్రామీణాభివృద్ధికి, రైతుల ఆత్మవిశ్వాసం పెంపుకు ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. కష్టపడితేనే ఫలితం వస్తుందనే విషయాన్ని తన జీవన విధానంతో చూపిస్తూ యువ రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.రైతు అంటే దేశానికి వెన్నెముక మాటను నర్సిరెడ్డి తన కృషితో నిజం చేస్తున్న నర్సిరెడ్డిని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో ఘనంగా “రేడియో కిసాన్ దివాస్ “

**సమీకృత వ్యవసాయంతో**
**అధిక లాభాలు**
**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**
**బాబురావు.**
**కృషి విజ్ఞాన కేంద్రం**
**కో-ఆర్డినేటర్ డాక్టర్ భరత్**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం రేడియో స్టేషన్లో శనివారం 'రేడియో కిసాన్ దివాస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిత రేడియో కేంద్రం ప్రాంగణంలో పలు ఔషధ, పూల మొక్కలతో ఏర్పాటు చేసిన “ప్రకృతి మాత గ్రీన్ గార్డెన్'ను స్టేషన్ ప్రోగ్రామ్ హెడ్ కొలిపాక శంకరరావు ప్రారంభించారు. అనంతరం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ కొలిపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బాబురావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ టీ.భరత్ , జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్, రామవరం పశు వైద్యులు డాక్టర్ జి. ఆనందరావు, పలువురు ఆదర్శ, అభ్యుదయ రైతులు పాల్గొని మాట్లాడారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సమీకృత వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందన్నారు. పంటలతో పాటుగా చేపలు, కోళ్లు, మేకలు, ఇతర పంటలతో వ్యవసాయం చేస్తే రైతుకు ఎంతో లాభామని తెలిపారు. రైతులను చైతన్య వంతులు చేసేందుకు రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రేడియో కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు,సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళలో మార్పు వచ్చిందని, అధిక దిగుబడులు సాధ్యమవుతున్నాయని పలువురు ఆదర్శ రైతులు ఈ సందర్భంగా తెలిపారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, క్రీస్తు రాజు, సందీప్, హనుమా, మొక్కల పెంపకం దారులు సూర్వి రాజశేఖర్, రామంచి శ్రీనివాస్, రేడియో స్టేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది బాబు సింగ్, సుమన్, ఆనంద్, కోటేశ్వరరావు, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



**-సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట.**

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన కుటుంబాలకు మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సంతోషంగా మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరుతూ మరి ఒకసారి మహా శివరాత్రి పర్వదినం పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుంది

**-విద్యుత్ కళాభారతి లో**
**జిల్లాస్థాయి ఫుట్ బాల్ పోటీలు**
**- ప్రారంభించిన**
**కలెక్టర్ జితేష్ పాటిల్.**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచలో జిల్లా స్థాయి ఆహ్వానిత ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ని జిల్లా కలెక్టర్ మరియు కేటీపీఎస్ ఏడవదశ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ సూర్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నుంచి మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, చర్ల, రుద్రంపూర్ మరియు పాల్వంచ జట్లు పాల్గొన్నాయి. రెండు రోజులు పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు కళాభారతి ఫుట్బాల్ క్లబ్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ పరంధామ రెడ్డి, ఫుట్బాల్ కప్ వ్యవస్థాపకులు సుధాకర్ రాజు, ఎస్సీ సివిల్ యుగపతి, ఆరిఫ్ పాల్గొన్నారు రెండు రోజులపాటు జరిగే పోటీలలో గెలిచిన జట్టుకి ట్రాఫిక్ మరియు నగదు బహుమతి ఇవ్వనున్నారు. క్రీడాకారులకు భోజన మరియు వసతి సదుపాయాలు భోజనం మరియు వసతి సదుపాయాలు నిర్వాహకులు కల్పించారు.



# జూలూరుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా ఫాస్టర్ నతానియేల్ రాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్రీస్తు సేవకులు**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)మండల పరిధిలోని పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం శనివారం హోలీ ఫెయిత్ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నుకున్నారు. జూలూరుపాడు మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షులుగా పాస్టర్ వేపూరి నతానియేల్ రాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాస్టర్ గోరపుడి ఇస్సాక్,కార్యదర్శిగా పాస్టర్ దామెర్ల శ్రీకాంత్,జాయింట్ సెక్రెటరీగా పాస్టర్ జి మహేష్,కోశాధికారి గా పాస్టర్ ఎం కిరణ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీలు గా పాస్టర్ మనోజ్ కుమార్,పాస్టర్ వై సమూయేల్ రాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు పాస్టర్ నతానియేల్ రాజ్ మాట్లాడుతూ మండల క్రీస్తు సేవకులకు ప్రభుత్వం ద్వారా గౌరవ వేతనం అందేవిధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిటీ పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలొ మండల పరిధిలోని క్రీస్తు దైవ సేవకులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకుందాం

**-జీవరాశి కనుమరుగయ్యే కాలం ఆసన్నమైంది**
**- ప్రముఖ ప్రకృతి కవి జయరాజు**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఈ భూమిపైన సమస్త జీవరాశి కనుమరుగయ్యే కాలం ఆసన్నమైందని, ప్రకృతి మాతను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని, ప్రముఖ ప్రకృతి కవి రచయిత డాక్టర్. జయరాజ్ అన్నారు.విజ్ఞాన దర్శిని, దీ నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విజ్ఞాన యాత్రలో భాగంగా, యాత్ర బృందం శనివారం కొత్తగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ప్రకృతి ప్రేమికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనేక పోరాటాల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, దాన్ని సఫలీకృతం చేసేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారనీ వెల్లడించారు. ఇటీవల రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర జరుగుతుందని దాన్ని అర్థం చేసుకుని, రాజ్యాంగ రక్షణకు పాటుపడాలని కోరారు. ప్రపంచంలో క్యాన్సర్ వీరవిహారం చేస్తున్నదని, ప్రాణాంతకమైన క్యాన్సర్ ను రూపుమాపేందుకు మనమందరం నిత్యజీవితంలో ప్లాస్టిక్ ని రూపు మాపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రకృతి పైన, రాజ్యాంగం పైన, సైన్స్ పైన, అవగాహనను కల్పించాల్సిన అవసరం ఏర్పడిందని, దాని దానిలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు, ప్రజా వైజ్ఞానికవేత్త రమేష్ మాట్లాడుతూ సైన్సు సాంకేతిక రంగాలలో ప్రపంచం దూసుకుపోతుందని, ప్రస్తుతం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కాలం ఆసన్నమైంది కానీ, మనుషుల్లో మార్పు రాలేదన్నారు. ఒక మెకానికల్ ఇంజనీర్ తన కారుకి చిన్న నట్టు పోతే వేసుకోలేని పరిస్థితి వచ్చింది అన్నారు. ఎలక్ట్రికల్ లో ఇంజనీరింగ్ పట్టాపుచ్చుకున్నవారు తన ఇంట్లో ఫీజు పోతే వేసుకోలేని పరిస్థితి ఉందని, దాన్నిబట్టి మనం చదివే చదువుల వల్ల ఉపయోగం ఏంటో అర్థం చేసుకోవాలని కోరారు. చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అభివృద్ధి చెందుతున్న సైన్స్ ని అందిపుచ్చుకోవాలని అప్పుడు మాత్రమే మన జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రకృతి ఆశ్రమం సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ జయరాజుకు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్‌బి శోభారాణి దంపతులకు, అవయవ దానం పై అవగాహన కల్పిస్తున్న అమ్మ నేత్ర శరీర అవయవదాన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఈశ్వర్ లింగం లను ఆశ్రమ సభ్యులు ఘనంగా సన్మానించి, సత్కరించారు. కన్వీనర్ సుగుణా రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన యాత్ర చేపట్టడం శుభదాయకమన్నారు. యాత్రకు కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని జాతీయ నాయకురాలు శోభారాణి, రాష్ట్ర కార్యదర్శి మెహర్ అలీ, ప్రకృతి ఆశ్రమం సభ్యులు శనగ వెంకటేశ్వర్లు, మల్లెల రామనాథం, మొక్కల రాజశేఖర్, ఎల్దండి పూర్ణచంద్రరావు, దయానంద సాగర్, బంగారి శంకర్, బిక్కులాల్, నంది శశి కుమార్, శోభారాణి, రఘు లు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మారగాని



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను శనివారం హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంఘసాని దుర్గయ్య కుటుంబాన్ని, పర్సా ఏసు కుటుంబాన్ని, పుల్లూరు కాసులు దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అనారోగ్యానికి గురి అయిన పెద్దగౌండ్ల సీతారాములను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మారగాని అశోక్, నాయకులు లాకవత్ వెంకటేశ్వర్లు, చల్లా రమేష్ ఇనపనూరు రాంబాబు, జవాజి వీరభద్రం, తేజావత్ శివ, ఎమ్మెస్సార్ యూత్ తదితరులు ఉన్నారు.

## గోదావరి నది వద్ద జాగ్రత్తలు తప్పనిసరి

**-ఈ బయ్యారం ఎస్ఐ సురేష్**



మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి నదీ పుణ్యస్నానాల కోసం స్నాన ఘట్టాల వద్ద భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున చింతల బయ్యారం గోదావరి నది వద్ద వద్ద పోలీసు సూచనలు ఏర్పాటు చేశామని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ తెలియజేశారు. శనివారం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడారు. శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని బయ్యారం ఎస్ఐ సూచించారు. భక్తులు పవిత్ర స్నానాలు చేయడానికి గోదావరి తీరానికి చేరుకునే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గోదావరి నది లోతు తెలియని ప్రాంతాలకు వెళ్లడం ప్రమాదకరమని, పిల్లలను ఒంటరిగా వదిలేయవద్దని హెచ్చరించారు. హెచ్చరిక బోర్డులను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కిన్నెరసాని వాగు వద్రెకు తాత్కాలిక మరమ్మత్తులు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని రామంజి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వలసల, నరసాపురం గ్రామాల మధ్య కిన్నెరసాని వాగుపై తూములు వేసి గ్రావెల్ మట్టి పోసి ప్రయాణికులు, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు ఇబ్బందులు పడకుండా సులభంగా ప్రయాణం చేసేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. ఈ పనులను మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, రాజమల్లు, ఈసం చంద్రయ్య కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈసం అనూష, వార్డు సభ్యులు ప్రశాంత్, నరేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రం,బాబు, కిషోర్ బాబు, హరి, ఉపేందర్, కనకరాజు, మాజీ వార్డు సభ్యులు బొమ్మయ్య, రామ్మూర్తి, వానపాకుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## 54వ డివిజన్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు

**- సిపిఐ అభ్యర్థి పల్లపోటు భాగ్యలక్ష్మి సాయిబాబు**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 54వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన తనకు ప్రజలు చూపిన విశ్వాసం, ఇచ్చిన మద్దతు మర్చిపోలేమన్నారు. అంతేగాక చేసిన సహాయం, ఇవన్నీ నా జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేని అమూల్యమైన జ్ఞాపకాలుగా నిలుస్తాయి అన్నారు.ప్రతి ఇంటి తలుపు తట్టినప్పుడు ప్రతి తల్లి, అక్క, చెల్లి అన్నా, తమ్ముళ్లు ప్రతి ఒక్కరు నాపై చూపిన ఆప్యాయత,ప్రతి చేతి కలుపులో కనిపించిన నమ్మకం తను నేను తో కలిసి వేసింది అన్నారు. అంతేగాక ప్రతి మాటలో వినిపించిన ప్రోత్సాహం,ఇవన్నీ నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు.కానీ ప్రజలిచ్చిన ప్రేమను గెలుచుకోవడం నా నిజమైన విజయమన్నారు.తన పై ఉంచిన విశ్వాసాన్ని జీవితాంతం గౌరవిస్తానన్నారు.ఇకపై కూడా ప్రజలు కష్టసుఖాల్లో వెంట నిలబడి, 54 వ డివిజన్ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. అన్నిటికంటే ఒక మహోద్భుతమైన రెండు మాటలు చెప్పక తప్పదన్నారు. అదే ప్రధానంగా మన శాసనసభ్యులు, కార్పొరేషన్ రూపాంతరం చెందడానికి సహకరించిన, కృషి చేసిన కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ల స్ఫూర్తితో నే 54 వ డివిజన్ నుంచి సి.పి.ఐ అభ్యర్థిగా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. అందుకు ఆ ఇరువురి నేతలు అవకాశం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందంటున్నారు. 54 వ డివిజన్ కుటుంబ సభ్యులకు,ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేసిన నైనిక రజువా



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రకృతి విజ్ఞాన యాత్ర కొత్తగూడెంకు చేరుకున్న సందర్భంగా అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సు సందర్భంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకృతిని కాపాడుకోవాల్సిన విధానం గురించి వివరిస్తూ, మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేస్తూ వీపునకు మొక్కను కట్టుకుని ఆక్సీజన్ మాస్క్ ద్వారా భవిష్యత్తులో రాబోయే అవాంతరాల గురించి తెలియపరుస్తూ అవగాహన కల్పించిన తీరు అక్కడ ఉన్న వారందరినీ ఆలోచింపచేసింది. నైనిక రజువా చేస్తున్న ఈ నిస్వార్థ సేవను సభకు హాజరైన విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, ప్రజా కవి జయరాజులు అభినందించారు. ఈ సందర్భంగా నైనిక రజువాను వేదికపైకి ఆహ్వానించి డాక్టర్ జయరాజు రచించిన 'అవని', విశ్వ వేదికపై స్వామి వివేకానంద, జన విజ్ఞాన వేదిక ప్రచురించిన ఆహార పదార్థముల కల్తీ -- కనుగొను విధానము -- ప్రమాదాలు అనే పుస్తకాలను బహుమతిగా అందించి సత్కరించారు.

# నేటి నుంచి కోటిలింగాల జాతర..అధిక సంఖ్యలో తరలిరానున్న భక్తులు....

-వచ్చే భక్తులకు సౌకర్యాలను పూర్తిచేసిన నిర్వాహక కమిటీ..
-అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తామని.. ఆలయ చైర్మన్ అల్లెం వెంకటేశ్వర్లు









**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి, ఫిబ్రవరి 14ఊమండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో గల కోటిలింగాల జాతర మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం నుండి మూడు రోజుల పాటు కొనసాగనున్నది. ఇల్లెందు డివిజన్లో రెండవ పెద్ద జాతరగా ప్రసిద్ధి గాంచిన ఇక్కడకు వేలాది మంది భక్తులు తరలివచ్చి పక్కనే గల కోటిలి ంగాలవాగులో పుణ్యస్నా నాలు చేస్తారు. అనంతరం శివున్ని ధర్శించుకొని మొ క్కలు చెల్లించుకుంటారు .ఖమ్మం,భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల నుండి భక్తులు మూడు జిల్లాల సరిహద్దులో ఉండటం అధిక సంఖ్యలో పాల్గొంటారు.భక్తులు కుటుంబ సమేతంగా తరలిరావటంతో మూడు రోజుల పాటు కోటిలింగాల ప్రాంతమంతా శివనామస్మరణలతో మారు మ్రోగుతుంది. కోటి లింగాల వాగు తీరాన కాకతీయుల కాలంలో శివుడు స్వయంబుడు వెలిసినట్లు చరిత్ర చెపుతుంది.ఈఆలయ ప్రాంగణంలో 108 శివలింగాలు, నాగేంద్రుడి విగ్రహం,సాలెపురుగు వం టి ఆకృతులను దాతల సహకారంతో ప్రతిష్టించారు.ఐతే కొన్ని దశాబ్ధాల కాలంగా పోలంపల్లికి చెందిన ఆదివాసీ కుటుంబం వారు జాతరను నిర్వహిస్తూ వస్తున్నారు. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో క్యూలైన్లు, చలువ పందిర్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. బుగ్గవాగులోకి దిగలేని భక్తుల కోసం విద్యుత్ మోటార్ల ద్వారా స్నానాలు చేసే అవకాశం కల్పించారు.ఇల్లెందు-మహబూబాబాద్ ఆర్అండ్ రోడ్డు నుండి లోపల కు కిలోమీటర్ దూరం వెళ్లి కోటిలింగాల ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. కాబట్టి కారేపల్లి పోలీస్ శాఖ వారు వాహనదారులు, కాలినడకన వచ్చే వారికి ఇబ్బందులు కల్గకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

**గేటుకారేపల్లి శివాలయంలో వైభవంగా స్వామివారి కళ్యాణం**

గేట్ కారేపల్లి బుగ్గవాగు సమీపంలో గల శ్రీఉమాసమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్వామివారి కళ్యాణ ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ఆదివారం ఉదయం ముత్యాలమ్మ, బొడ్రాయి,అంజనేయస్వామికి అభిషేకం పూజలు, వస్త్రధారణ,ఇత్యాధిక్యములతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. అదే రోజు రాత్రి 8గంటలకు స్వామివారికళ్యాణంను కన్నులపండుగగా నిర్వహిస్తారు.మరుసటి రోజు ఆంజనేయస్వామికి ఆకుపూజ,సాయంత్రం 6గంటలకు పురవీధి సేవలతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పర్సాపట్టాభిరామారావు కార్యనిర్వాహహణాధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మైక్ సెట్ వితరణ

-ఆలయానికి బహుమతిగా అందజేసిన కొత్తకమలాపురం వాసి తిరుమలాచారి
-శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటాచారి







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి14ఊసింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి దేవాలయానికి మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామానికి చెందిన గుండోజు తిరుమలాచారి దేవాలయ కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవా లయం అధ్యక్ష, కార్యద ర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి,గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మైక్ సెట్ ను అందిం చారు.ఈ మైక్ సెట్ ను 22 వేల రూపాయలతో కొనుగోలు చేసి ఉంటుందని శ్రీ పోతులూరి వీరబ్ర హ్మం దేవాలయానికి అంద జేయడం జరిగిందని గుండోజు తిరుమలా చారి తెలియజేశారు.ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షులు రామమూర్తి మాట్లాడుతూ... మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయంలో నేటి సాయంత్రంశివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగు తుందని తెలిపారు. దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తు లు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచి తీర్థప్రసాదాలు స్వీకరి ంచి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రత్న విలాసాచారి, మియాపురం రమేష్, శ్రీరామోజు రమేష్,కొమ్ము ఉపేందర్,గుండోజు శ్రీను, మోడేపల్లి వాసు,అద్దంకి వీరభద్రాచారి వేముల కోటాచారి బ్రహ్మచారి రత్నాచారి పాల్గొన్నారు.

# తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులకు క్రీడల నిర్వహణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం సమావేశం ఈ రోజు 14 ఫిబ్రవరి 2026 యూనియన్ ఆఫీస్ ఇందిరానగర్, ఖమ్మం నందు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో నాలుగవ తరగతి సంఘము జిల్లా అధ్యక్షులు జి.బిక్కు అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా పలు తీర్మానములు ఏకగ్రీవంగా తీర్మానించారు.మార్చి నెల 01 వ తేదీన మహిళా నాల్గవ తరగతి ఉద్యోగుల క్రీడలు నిర్వహణకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారు కావున అన్ని శాఖల జిల్లా అధికారులను జిల్లా సంఘము నగర శాఖ సభ్యులను కలవడానికి తీర్మానించారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు అందరు 2026 సభ్యత్వం తీసుకోవాలని.అవుట్ సోర్సింగ్ నాల్గవ తరగతి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తీర్మానించారు . క్రీడలు 01.03.2026 న ఉదయం 9.00 గంటలకు సర్దార్ పటేల స్టేడియం, ఖమ్మం నందు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమములో నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యదర్శి కె వెంకటరమణ మరియు గౌరవ అధ్యక్షులు వెంకన్న హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య , నాయకురాలు పి. అంజమ్మ, జిల్లా కోశాధికారి అజ్మత్ బెగ్ సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు మాజీ అధ్యక్షులు జి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్రావు, గఫూర్ పాల్గొన్నారు అలాగే మహిళా ఉద్యోగులు విజయ కుమారి, మేరీ, సక్కుబాయి, భాగ్యలక్ష్మి, మాధవి పాల్గొన్నారు ఔట్సోర్సింగ్ సిబ్బంది నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు .ఈ సమావేశంలో నగరశాఖ అధ్యక్షుడు వి కనకారావు కార్యదర్శి జి రాంబాబు కోశాధికారి జానీ మియా పాల్గొన్నారునాలుగో తరగతి ఉద్యోగులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు.

# నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళి

**- 28వ డివిజన్ కౌన్సిలర్గా ఎన్నికైన దండి రంగారావుకు ఘన సన్మానం**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ 28వ డివిజన్లోని షాబాదు నగర్ కు చెందిన సిపిఐ దివంగత నేత షాబాద్ నారాయణరెడ్డి నాలుగో వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి కౌన్సిలర్ దండి రంగారావు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును ఆయన కట్ చేశారు. కాగా నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన రంగారావును షాబాద్ కుటుంబ సభ్యులు సాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత టపాసులు పేల్చి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, డివిజన్ సిపిఐ సెక్రటరీ లగిశెట్టి రమేష్ , సిపిఐ డివిజన్ నాయకులు షాబాదు చిన్న సైదిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రజబెల్లి, నారా పొంగు కోటయ్య , శ్రీను, రమేష్, బూరెల రాము, నిమ్మనబోయిన పాండురంగ, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**

వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్,సిపిఎం,సిపిఐ కౌన్సిల్లర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఖమ్మం తన క్యాంప్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,తిరుపతి శివ కుమారి,చిలక చిన్న కోటయ్య,కిన్నెర కృష్ణ, దొంతెబోయిన వెంకటేశ్వర్లు,మాదినేని సునీత,నల్లమోతు శైలజ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో



అధికార పార్టీకీ ఎదురొడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర ఒకసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ కి ఎదురులేదు అన్న వాళ్ళకి మనము గట్టిగా దీటుగా పోటీ ఇచ్చామని నేను బాధ్యత తీసుకున్న అని తెలిసి అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసిన మన బీఆర్ఎస్ అభ్యర్థులు వెనకాడకుండా ఎదురు పోరాడన్నారు.రాష్ట్రంలో చాలా చోట్ల హంగ్ ఏర్పడిందని బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించామని కొత్తగూడెం కార్పొరేషన్ కూడా హంగ్ రావడం వలన సింగరేణి బొగ్గు కుంబకోణానికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు తెలిపామని అన్నారు .కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,జిల్లా నాయకులు మంజుల మదనలాల్,లకావత్ గిరిబాబు,మాజీ ఎంపిపి కృష్ణార్జునరావు,సీనియర్ నాయకులు విశ్వేశ్వర్రావు,వైరా మండల



అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షుడు సురేష్,సిపిఎం కార్యదర్శి భూక్యా వీరభద్రం,సిపిఐ కార్యదర్శి ఎర్రా బాబు,నాయకులు నాగభూషణం,కొత్త వెంకటేశ్వర్లు,సుధీర్,కిరణ్,ప్రసాద్,దొండపాటి రమేష్,బోసు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు..



# తీర్థాల జాతరకు రూట్ మ్యాప్ సిద్ధం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

మహా శివరాత్రి సందర్భంగా తీర్థాల జాతర (శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం) కు విచ్చేసే భక్తులు ట్రాఫిక్ /పార్కింగ్ ఏర్పాట్లను తప్పనిసరిగా పాటించగలరని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేసింది. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్, పార్కింగ్ ఏరియాల వివరాలను ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ శనివారం విడుదల చేశారు.

**ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ శనివారం విడుదల చేశారు.**

1.ఖమ్మం పట్టణం వైపు నుండి వచ్చే వాహనాలు దానవాయిగూడెం –రామన్నపేట – కామంచికల్ మీదుగా వచ్చి కామంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డు ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోవాలి.

2.ట్రాక్టర్లు, లారీలు కామంచికల్ – పాటివారి గూడెం – జాన్బాద్ తండా మార్గం ద్వారా వెళ్లి కామంచికల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయాలి.

3.ఖమ్మం నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామ ప్రవేశం వద్ద స్కూల్ దారి నుండి వెంచర్ ప్రక్క మార్గం ద్వారా తీర్థాలకు వెళ్లాలి.

4.డోర్నకల్, పాపటిపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామాయిల్ తోట దారి ద్వారా కామంచికల్ వైపు వచ్చి నది ఎడమ వైపు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.

5.మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుండి వచ్చే వాహనాలు తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.

6.కురవి, ములకలపల్లి వైపు నుండి వచ్చే ఆటోలు, ట్రాక్టర్లు యం.వి.పాలెం – గుండాల తండా మార్గం ద్వారా వచ్చి తీర్థాల గ్రామ



ప్రవేశం వద్ద కుడి వైపు ఉన్న క్వారీ దారి ద్వారా గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలి.

7.ఖమ్మం రూరల్ వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు మరియు కార్లు పల్లెగూడెం – గోళ్ళపాడు మార్గం ద్వారా వచ్చి మామిడి తోటకు ముందు ఎడమ వైపు తిరిగి ఆకేరు బ్రిడ్జి దాటి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.

8.ములకలపల్లి క్రాస్ రోడ్ నుండి వచ్చే ట్రాక్టర్లు, ఆటోలు, ట్రాలీలు, లారీలు, డీసీఎంలు పల్లెగూడెం్ జంక్షన్ నుండి ఎ.వి.పాలెం్ జంక్షన్ వరకు గూడూరుపాడు గ్రామం మీదుగా వెళ్లి వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి.

9.ములకలపల్లి జంక్షన్ (మహబూబాబాద్ క్రాస్ రోడ్) నుండి పల్లెగూడెం్ జంక్షన్ – పోలపల్లి – గొల్లపాడు మార్గం ద్వారా కేవలం కార్లు మరియు ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించబడతాయి. ఈ వాహనాలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్కింగ్ చేయాలి.

భక్తులు పై సూచనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించి జాతరను సజావుగా నిర్వహించేందుకు సహకరించగలరని సీఐ పేర్కన్నారు.

# పుల్వామా అమరవీరులకు నివాళి

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**









ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ త్రివేణిస్కూల్ లో విద్యార్థి నీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మరియు యాజమాన్యం ఈరోజు పుల్వామా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 2019 ఫిబ్రవరి 14 జమ్ము కాశ్మీర్లో సైనిక బలగాన్ని తీసుకు వెళుతున్న వాహనా ల కాన్వాయ్ పై ఉగ్రవాదులకి సంబంధించిన కారుతో ఆత్మాహుతి దాడి జరిపి 40 మంది అమర వీరుల మృతికి కారణమైన ఈ రోజున భారతదేశంలో బ్లాక్ డే గా పిలుచుకుం టారు.ఈ సందర్భంగా త్రివేణి డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికుల యొక్క గొప్పదనాన్ని వివరించారు, అలాగే వారి మృతికి సంతాప సూచికంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన దేశ రక్షణకోసం గడ్డకట్టే చలిలో సైతం, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,వారి కుటుంబాలను సైతం ఇక్కడే విడిచి పోరాడుతున్న మన సైనికులు నిజమైన హీరోలని, వారి పట్ల మనం ఎప్పుడు గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,వైస్ ప్రిన్సిపాల్ స్వప్న , ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు సందీప్ ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

శ్రీ రాజా సాయి మందిరం వివిఎం బంజర్ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. శనివారం శ్రీ రాజా సాయి మందిరం వారి వివిఎం బంజర్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు జెన్నారెడ్డి విజయ జ్ఞాపకార్థం ఖమ్మం మమత జనరల్ హాస్పిటల్ ఱ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

300 మంది క్యాంపుకు హాజరు వారిలో నుండి 60 మంది శుక్రవారం ఆపరేషన్కు ఖమ్మం 16వ తారీకు సోమవారం ఖమ్మం మమతా హాస్పిటల్ కు తరలించి ఉచితంగా శుక్లాలు ఆపరేషన్లు చేయించనున్నారు. మమత హాస్పటల్ కు చెందిన డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ దీపిక, డాక్టర్



అభిరామిరెడ్డి.,ఉపేందర్, ఆప్తాలలిస్ అనిల్, వెంకటరమణ, ఎమ్మార్పీ సిరిజ, స్టాఫ్ నర్స్ సంఘవి శివ, శీను,సూరి, బైర్రాజు నాగ వర్మ,ఇందుమతి, వైద్య సేవలు అందించారు. మమత యాజమాన్యానికి డాక్టర్లకు, హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయ బృందానికి శ్రీ రాజ సాయి మందిరం చైర్మన్ నీలాపు ఉమారాణి, జె.నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

# నీలాద్రి మహాశివరాత్రి మహా జాతర

**– మహాశివరాత్రికి ముస్తాబైన నీలాద్రి ఆలయం**
**– జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

నీలాద్రిలో మహాశివరాత్రికి మహాదేవుడి మహా జాతరకు నీలాద్రీశ్వర ఆలయం సిద్ధమయ్యింది. అలాగే పెనుబల్లి మండలంలోని శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి శైవక్షేత్రాలు మహాశివరాత్రి శోభన సంతరించుకున్నాయి. మహిమాన్విత శైవ క్షేత్రం పెనుబల్లి మండలంలోని నీలాద్రిశ్వర ఆలయంలో మహాశివరాత్రి జాతరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఈవో రజనీకుమారి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయాన్ని శివలింగాల చిత్రాలతో, రంగవల్లులతో సుందరీకరించారు. పరమేశ్వరుని దర్శనార్థం స్నానమాచరించేందుకు కోనేరుని ఆధునికరించారు. భక్తులకు స్వామి వారి దర్శనార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. సుమారు 30 వేల మందికి పైగా అంచనాతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సత్తుపల్లి, వియ్యం బంజర్, కొత్తగూడెం నుండి ఆర్టీసీ నీలాద్రికి ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసింది. పోలీసు నిఘా ఏసిపి వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సీఐ ముత్తి లింగయ్య, ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో నీలాద్రి సన్నిధిలో పటిష్ట పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలవకుండా పటిష్ట చర్యలను





చేపట్టారు. నీలాద్రి ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గాలను, పార్కింగ్, బైక్ పార్కింగ్, ఇతర వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. వాటిని ఏసిపి వసుంధర యాదవ్ శనివారం పరిశీలించి పోలీసు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. జాతరలో ఆకతాయి అల్లరి మూకలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ అవాంఛనీయ ఘటనలను పాల్పడే వారిపై పోలీసు నిఘా ఉంచి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసు శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ఈపి ఆపరేటర్స్ ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి

**– ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

స్థానిక సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులు భర్తీ చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ( ఐ.ర్ అండ్ పి.ఎం ) ప్రధాన కార్యాలయం కొత్తగూడెం కు స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ద్వారా వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆపరేటర్లకు సంబంధించి సీ గ్రేడ్ మరియు బి గ్రేడ్ పదోన్నతులు కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు , కొత్తగూడెం , ఇల్లెందు , సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న బి గ్రేడ్ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పిం చేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు మేకలకుంట సర్పంచ్ ఎంపిక

**–ఉత్తర్వులు మంజూరు చేసిన డిపిఓ.**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్ లో ఈనెల16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా గ్రామ పంచాయితీ సర్పంచ్ల శిక్షణా తరగతులకు కొణిజర్ల మండలంలోని మేకలకుంట గ్రామ సర్పంచ్ భూక్యా అనిత జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఎంపిక చేశారు. ప్రతి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మేకల కుంట సర్పంచిని ఈ శిక్షణ తరగతులు కు ఎంపిక చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై ఐదు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో వైరా మండలం లోని విప్పలమడక సర్పంచ్ మేడా హేమిమ చక్రపాణి, రఘునాథపాలెం మండలంలోని జీకే బంజర సర్పంచ్ ఎం.జ్యోతి, చింతగుర్తి టీ.ప్రియాంక,ఈ తరగతులకు ఎంపిక చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా కోటిలింగాల జాతరకు సర్వం సిద్ధం..

**– అన్ని శాఖల వారి సమన్వయంతోనే జాతర ఏర్పాట్లు పూర్తి..**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి1ఊమండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో శ్రీ కోటిలింగాల దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకు ఒడా జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య పనుల కోసం ఆరు బృందా లను నియమించినట్లు వెల్లడిం చారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో స్వామివారి దర్శనం సాఫీగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్,రవాణా తదితర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలం వెంకటేశ్వర్లు,భాగ్యనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హిరాలాల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు అనిల్,నెహ్రూ, నిరంజన్ కుమార్,సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు శ్రీపార్వతి సమేత స్వయంభూ రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవం

**–స్వామి ఆశీస్సులు అందుకోనున్న భక్తులు**
**– అనంతారం గ్రామ స్వయంభూ రామలింగేశ్వర స్వామికి ఓ చరిత్ర**

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)





నేడు జరగబోవు శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సర్వం ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని తనికెళ్ళ, కొణిజర్ల,అనంతారం గ్రామాలలో ఉన్న ఆలయాల వద్ద గ్రామ పెద్దలు, కమిటీసభ్యులు,భక్తులు కలిసి కళ్యాణ మండపాలను అలంకరణ చేసి తోరణాలు కట్టిశీచి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. లిలిఅనంతారం గ్రామంలోనీ క్రీ,,శే, కీసర రుక్మారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గత 35 ఏళ్ల క్రితం స్వయంభూ రామలింగేశ్వరునీగా అవతారంతో భూమిని పెకిలించి వెలిసిన ఆ స్వామి ఎంతో భక్తులకు ఎన్నోనో కోరికలు తీర్చినారు. స్వామి సేవకు ఆనాటి నుండి నేటి వరకు కూడా భక్తులు రోజురోజుకీ పేరుగుతూనే ఉన్నారు. రామలింగేశ్వర స్వామి కి ఓప్రత్యేకత ఉన్నది. అంతేకాకుండా ఆ స్వామికి ఓచరిత్ర కూడా లేకపోలేదు. క్రీ,,శే రుక్మారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గత 35 ఏళ్ళ క్రితం వెలిచిన ఆ స్వామి వెలుగులోకి రాకుండా గోప్యంగా వున్నారు. ఐన ఆపదలో ఉన్న అభాగ్యులను, పలురకాల ఇబ్బందులన్న కుటుంబాల్ని,ఆరోగ్యం బాగులేని వారిని తన చెంతకు చేర్చుకొని బాధలు పోగొట్టే బంగారు స్వామిగా ఆపద్బాంధవుడుగా భక్తులకు ఆశీస్సులు అందించి స్వస్థత పరిచారు. విషయం చుట్టుపక్కల గ్రామాలకు వ్యాప్తి చెందడశీతో స్వామి చెంతకు వచ్చేవారికి ఆయనను నమ్మిన వారికి నమ్మినంత సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాచూపుతూ దీవనలు అందిస్తున్నారు. పిల్లలు లేని వారికి సంతాన పాప్తరస్తుగా,దారి తప్పిపోయిన పశువులను దారి చూపే దేవునిగా, విలవేల్పులుగా కొలుచే వారికి కొంగుబంగారముగా వరాలు అందించి ఎందరినో ఆశీర్వదించిన రామలింగేశ్వర స్వామి మహా శక్తిమంతుడు. క్రీ,శే రుక్మారెడ్డి కుటుంబ సభ్యులు కీసర పద్మజరెడ్డి కృష్ణరెడ్డి దమతులు ఆస్వామి సేవకు లోనై సేవలోనే తరిస్తూన్నారు. ప్రతినిత్యం తలుచుకుంటూ దేవుని సన్నిధికి వెళ్లే భక్తులకు దారులు పరుస్తున్నారు. తన కుటుంబంలో నిరవేరిన ఓ అద్భుతమైన సంఘటనతో స్వామి యొక్క శక్తి ఆనోటా ఈనోటా తెలిసి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామలసైతం తెలియటంతో స్వామిని కొలుచుకుంటున్నారు. స్వయశీభూ రామలింగే శ్వరుని కి దశాబ్ద కాలం నుండి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సుమారు 2వేల మంది భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి రోజు నిర్వహించే శివపార్వతి కళ్యాణ కార్యక్రమం రాత్రిపూట నిర్వహిస్తారు. కానీ మహాశివరాత్రి,మాస శివరాత్రి పిలువబడటం తో అనంతారం గ్రామంలో వెలిసిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం మాత్రం ఉదయం నిర్వహిస్తారు. శివ మహేశ్వరశ్యశీభు:సినాకి స్వస్తిశ్రీ వ్యవహారిక చంద్ర మానేనా శ్రీ విశ్వవసు నామ సంవత్సరం మాఘ బహుళ త్రయోదశిలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ పార్వతి సమేత స్వయంభూ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమం ఉదయం 11-01 ని,,లకు నిర్వహించే కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు మహ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కమనీయమైన ఆస్వామివారి కళ్యాణాన్ని చూసి తరించాలని ఆ స్వామి కృపకు పాత్రుగాలరని,స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసే మా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవాలని కీసర పద్మజా రెడ్డి కృష్ణారెడ్డి దంపతులు భక్తులను కోరుతూన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఏర్పాట్లను శనివారం కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదివారం మహాశివరాత్రి ని పురస్కరించుకొని జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాటు చేసే బందోబస్తు వివరాలను జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మిని అడిగి తెలుసుకుని, ఆమెకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్, క్యూ లైన్లు, కోనేరు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, శ్రీ అంకమ్మ తల్లి ఆలయ చైర్మన్ పానుగంటి రాఘవులు, పెద్దారపు నాగరాజు, తదితరులు ఉన్నారు.

# నేడు బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ 14:**
ఖమ్మం నగరం బోనకల్ రోడ్డు లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నేడు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ దంపతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నేలకొండ వీరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిదంపతులైన శివ పార్వతుల కళ్యాణం రోజునే బ్రహ్మంగారి కళ్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం కళ్యాణం నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై 5గంటల నుండి 9 గంటల వరకు స్పటిక లింగమునకు పంచామృత అభిషేకాలు, గణపతి పూజ, పుణ్యా వచనం, పంచ బ్రహ్మలు, ప్రధాన కలశ స్థాపన, మండపారాధన అనంతరం 11 గంటల 30 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ దంపతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం మహ అన్నదాన వితరణ చేయనున్నట్లు ఆయన వివరించారు. రాత్రి 7 గంటలకు గోవింద మాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల కళ్యాణమూర్తులకు పల్లకి సేవ, రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం లింగోద్భవం శ్రీ కాశీ విశ్వేశ్వర స్పటిక లింగానికి అభిషేకములు, భజనలు పూజా కార్యక్రమాలు దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నర్సింగోజు ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## శ్రీ పరమేశ్వరుని ఆలయ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలో గంగారం పోలీస్ బెటాలియన్ నందు ఉన్న శ్రీ పరమేశ్వరుని ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని శనివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు నందు ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం జిల్లా జైలు నందు నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి ధైర్యం చెప్పారు.ఇటీవల జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో అరెస్ట్ చేయడం జరిగింది.14 రోజులుగా రిమాండ్ లో ఉండగా త్వరలో బెయిల్ వస్తుందని ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు.వారితో పాటు నాయకులు కూరాకుల నాఘభూషణం,=జీజ కృష్ణ, మక్బుల్,భీరెడ్డి నాగచంద్రారెడ్డి,బచ్చు విజయ్ కుమార్,బిక్కసాని జస్వంత్,బత్తుల మురళి,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి

### -పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని తిరు మలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు .స్థానిక పంచా యతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ను నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు.పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదన్నారు. గ్రామాభివృద్ధిలో ఇటు పాలకులు,అటు ప్రజలు, అధికారులు ఐక్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, ఏఎన్ఎం వై రాణి, అంగన్వాడి టీచర్ ధనలక్ష్మి,ఆశ వర్కర్ కే రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–**
గుట్ట మల్లారం అటవీ ప్రాంతంనుండి వస్తున్న ఇసుక లారీలు వలన గుట్ట మల్లారం గ్రామంపై దుమ్ము ధూళి అధికంగా వస్తోందని ఆ ప్రాంత నివాసులు శనివారం అడ్డుకున్నారు.ఇసుక లారీల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడంతో త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.దుమ్మునుండి తమను కాపాడాలని లారీలను వెంటనే నిలిపివేయాలని కోరారు.

## గుమ్మడి నరసయ్యకు అరుదైన గౌరవం

### – గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి చే హానరరీ డాక్టరేట్ అవార్డు






**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**
చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హానరరీ డాక్టరేట్ అవార్డును ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యకు బహుకరించారు. శనివారం నాడు భారతీయ విద్యా భవన్ వేదికగా మైలాపూర్ చెన్నైలో ఈ కార్యక్రమం జరిగింది. గుమ్మడి నరసయ్య ఇల్లందు నియోజకవర్గంలో ఐదు సార్లు గెలుపొంది ప్రజా సమస్యల పట్ల మంచి అవగాహన కలిగిన వ్యక్తిగా గుమ్మడి నరసయ్య ను కొనియాడారు. సమర్థవంతమైన విలువలతో కూడిన నాయకత్వం ఆయనలో ఉన్నదని, తాను ఎంచుకున్న ఫీల్డ్ ద్వారా అనేక ప్రజా పోరాటాలను నిర్వహించడం, తద్వారా సమాజంలో నరసయ్యకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని గ్రహించినట్లు సబికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యపాత్ర వహించిన నామినేషన్ కమిటీ మెంబర్ డాక్టర్ గౌని నరసింహ గౌడ్, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ఎండి అరిఫుద్దీన్ లకు గుమ్మడి నరసయ్య ధన్యవాదాలు తెలిపారు.

## విఎస్ఎస్ సభ్యులకు చెక్కు అందజేసిన పిసిసిఎఫ్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో అన్నపురెడ్డిపల్లి వన సంరక్షణ సమితి సభ్యులకు శనివారం పిసిసిఎఫ్ సువర్ణ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో విఎస్ఎస్ సభ్యులు ఎదురు సాగు చేశారని, ఆ ఎదురును 2025 లో కట్ చేయగా అందులో వచ్చిన లాభంలో వాటా రూ 21.20 లక్షల చెక్కును విఎస్ఎస్ అధ్యక్షులు చేదురుపల్లి రాములు కు అందజేశామన్నారు. వన సంరక్షణ సమితి వలన అడవుల పునరుద్ధరణతో పాటు సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అన్నపురెడ్డిపల్లి వన సంరక్షణ సమితి సభ్యులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విఎస్ఎస్ అధ్యక్షున్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎఫ్డిఓ కోటేశ్వరావు, ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య, సెక్షన్ ఆఫీసర్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్ ఆదినారాయణ,వన సంరక్షణ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్రావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న

## -17వ వార్డు మున్సిపల్ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 14 :**



పట్టణంలో గల అంబేద్కర్ నగర్ కు చెందిన వేము ప్రభాకర్ రావు (50) శుక్రవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కల్లూరు మున్సిపల్ 17వ వార్డు మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్ ప్రభాకర్ రావు నివాస గృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఆయన భౌతికకాయం పై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభాకర్ రావు మృతి అంబేద్కర్ నగర్ కు ప్రతి ఒక్కరిలో తీవ్ర విషాదాన్ని నింపాయని ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభాకర్ రావుకు భార్య భానుప్రియ వీరిద్దరి మధ్య కుమార్తె కుమారుడు ఉన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు (ఆర్టిస్ట్) బివి మాజీ ప్రజా ప్రతినిధులు మేకల కృష్ణ ఉబ్బన వెంకటరత్నం యూత్ సభ్యులు అంబేద్కర్ నగర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా బిఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం

## -ప్రతిపక్ష పాత్ర పోషించాలి,- తాత మధుసూదన్ రావు

**వైరా సూర్య ఆర్సి :--**

వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ భవన్ నందు ఘనంగా సన్మానించారు ఏమ్మెల్సీ ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీ కౌన్సిల్లర్లకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీతాతామధుసూదన రావు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా అభినందన తెలిపి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి శివ కుమారి, చిలక చిన్నకోటయ్య,కిన్నెర కృష్ణ, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత, నల్లమోతు శైలజ లను వారు సన్మానించి పేరుపేరునా శుభాకాంక్షలుతెలియజేసారు .అనంతరంవారు మాట్లాడుతూ:బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో



అధికార పార్టీకీ ఎదురొడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర.. మరోసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఏమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, కట్టా కృష్ణార్జున రావు, పోట్ల శ్రీనివాస్ రావు, వైరామండలపార్టీఅధ్యక్షులు బాణాలవెంకటేశ్వరరావు, నాయకులు వనమా విశ్వేశ్వరరావు, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి నాయకులు భూక్యా వీరభద్రం, వైరా సిపిఐ డివిజన్ కార్యదర్శి నాయకులు ఎర్ర బాబు, మాచర్ల నాగభూషణం, నాయకులుకామినేనిశ్రీనివాసరావుకొత్త వెంకటేశ్వర రావు, మాదినేని ప్రసాద్,నూకలప్రసాద్ నూకల శ్రీనివాసరావు ,ఇతరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెటర్ రాయపూడి జన్మదిన వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ప్రముఖ రంజీ క్రికెటర్, సామాజిక వేత్త, అమ్మ ఒడి నా తెలంగాణ స్వచంద సంస్థ వ్యవస్థాపకులు రాయపూడి నాగేంద్ర జన్మదిన వేడుకలు అడవిమల్లెల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ తేళ్ల.ఆనంద రావు, వార్డు సభ్యులు మెరుగు. నరసింహా రావు, కండె. కాంతారావు, జొన్నలగడ్డ. రామకృష్ణ గ్రామ పెద్దలు మండడపూ అశోక్ కుమార్ , గుంట్రు.ప్రసాద్,మాలావత్. ప్రేమ కుమార్, పులపాక. రవి, జొన్నలగడ్డ. కోటి, ధారవత్. మోహన్ రావు, అజ్మీరా. శ్రీనివాస రావు,బాదావత్. రాములు, మూడు.కృష్ణ,మూడు. రమేష్, మూడు. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారత జవాన్లకు సలాం..

## -సందేశ్ ఆతే హై.. సందేశపు లేఖలతో ఆత్మీయతను పంచుదాం..

## -తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో ఆర్మీ వైద్యశాలలు, పాఠశాలలు నెలకొల్పాలి.

## -విద్యార్థులతో మాజీ మిసెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా..

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**




భారత దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి భారత సరిహద్దుల్లో శత్రు దేశాలతో వీరోచిత పోరాటాలు చేస్తూ మనమంతా హాయిగా నిద్రించేలా కృషిచేస్తున్న భారత జవాన్లకు సందేశం ఆతే హై అనే నినాదంతో భారతదేశ వ్యాప్తంగా గల పాఠశాలల విద్యార్థులు తమ చేతి రాతలతో లేఖలను రాసి వారిలో ఆత్మీయతను పంచుతూ.. భారత జవాన్లకు అభివందనం చేద్దామని మాజీ మిస్సెస్ ఇండియా రన్నరప్ హైకోర్టు న్యాయవాది, డాక్టర్ మహమ్మద్ ఫర్హా అన్నారు.. ఖమ్మంలో పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో భారత సైనికుల వీరోచిత పోరాటాలు, వారి త్యాగాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవేర్నెస్ చేస్తూ లేఖలను స్వయంగా రాసి భారత జవాన్లకు తమ సలాం అంటూ... ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు.. సందేశ్ ఆతే హై.. అనే సందేశపు లేఖలతో వారిలో ఆత్మీయత, మానసిక స్థైర్యాన్ని నిపుదాం అని ఆమె పిలుపు నిచ్చారు. మన భారత జవానులు సరిహద్దులో మన దేశ రక్షణకోసం తమ శక్తిని వోడ్డి మానసిక సంఘర్షణ, అనేక ఒత్తిడిలతో నిరంతర అనేక సవాళ్లను ఎదుర్కొంటూ.. మన భారత సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మన దేశాన్ని కాపాడు తున్నారని ఆమె అన్నారు. సరిహద్దు భద్రత అంశంలో జమ్మూ కాశ్మీర్ నుండి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశ సరిహద్దులను శత్రువుల చొరబాట్ల నుండి కాపాడుతూ.. , తీవ్రవాద వ్యతిరేక చర్యలపై కూడా ఉక్కుపాదం మోపుతూ.. ఉగ్రవాద కార్యకలాపాలను అణచి వేయడంలో మన భారత సైనికుల పాత్ర అనిర్వచనీయమని ఆమె అన్నారు. విపత్తు నిర్వహణ వరదలు, భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలను రక్షించడం.శాంతి పరిరక్షణ, దేశ సరిహద్దుల్లో శాంతి భద్రతనునెలకొల్పడం. సహాయక చర్యలు: మారుమూల ప్రాంతాల్లో వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం. సైనికుల పాత్ర అభినందనీయం అని అన్నారు. సియాచిన్ వంటి అత్యంత శీతల ప్రాంతాలు, రాజస్థాన్ ఎడారిలో తీవ్ర ఉష్ణంలో విధులు నిర్వహించడం హర్షణీయమన్నారు. సుదీర్ఘకాలం తమ కుటుంబానికి దూరంగా ఉంటూ..మనదేశాన్ని కాపాడుతున్న రియల్ హీరోలు వీరే అని ఆమె కితాబునిచ్చారు. మన భారత సైనికులు ఎదుర్కొనే సవాళ్లకు మన మంతా సెల్యూట్ సలాం పేరుతో సందేశ్ పంపుదామని ఆమె అన్నారు. సైనికులు పర్యావరణ అనుకూలత, ఒంటరితనం, బెదిరింపులు వంటి వివిధ సవాళ్లను ఎదుర్కొంటారని, వారి విధుల్లో దృష్టి కేంద్రీకరించి, స్థితిస్థాపకంగా ప్రభావ వంత...సైనికుడిగా ఉండటం అంటే ఏమిటి? తరచుగా స్టేషన్ మార్పులు, సుదీర్ఘకాలం కుటుంబాలకు, పర్వదినోత్స వాలకు దూరంగా ఉంటూ.. మన దేశ రక్షణకోసం, మన భవిష్యత్ తమ నిద్ర హారాలు మానుకుని మనమశీతా మన నివాసాలలో గల ఫ్యాన్లు, కూలర్లు, ఏసిలలో హాయిగా శయనంను పొందుతున్నామని ఆమె అన్నారు. భారత జవాన్లకు తాత్కాలిక మానసిక ఉపశమనమును కలిగించేందుకు సందేశ్ ఆతే హై అనే నిర్వచనంతో భారత సరిహద్దులో మన దేశ రక్షణకోసం పహరా కాస్తున్న భారత జవాన్లకు మన లేఖలు వారిలో








ఆత్మీయ స్థైర్యాన్ని నింపేవిధంగా దోహదపడతాయని ఆమె అన్నారు..

మన భారత సైనికులు పర్యావరణాన్ని బట్టి అనేక ఇబ్బందులను ఎదుర్కోశీటూ మనకోసం, మన భావితరాల కోసం వారి త్యాగాలు, వారి అకుంఠిత దీక్ష, పట్టుదల , విధి నిర్వహణలో విరామమెరుగని భారత యోధుల ధైర్య సాహసాలను నేటి విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, పాఠ్యాంశాల ద్వారా గ్రైకొని వాటిలో స్ఫూర్తిని నింపాలని ఆమె కోరారు.. వారు అనేక అసాధారణ సవాళ్లు, శారీరక ప్రమాదాలనుఎదుర్కొంటూ...తరచుగా యుద్ధశీలో భారత దేశ రక్షణ కోసమే విధులు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి జీత భత్యాలు 25% పెంచాలని ఆమె కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అన్ని జిల్లాలో పూర్తిస్థాయిలలో ఆర్మీ వైద్య శాఖలు, ఆర్మీ ప్రభుత్వ పాఠశాలలను ప్రత్యేకంగా నెలకొల్పి ఆర్మీ ప్రత్యేక దినోత్సవాలలో భారత దేశ వ్యాప్తంగా వర్చువల్ గా ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని అనే విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ వైద్యులకు అండగా ఉంటాం....

–కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్..

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

పేద ప్రజలకు 24 గంటలు365 రోజులు అందుబాటులో ఉండే గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు. ఖమ్మం పట్టణంలో ని మంచికంటి ఫంక్షన్ హాల్లో ఆర్ఎంపిడబ్ల్యూఏ 10వ జిల్లా మహసభ జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని కొండలరావు అధ్యక్షతన జరిగిన సభకి ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి లపై దాడులు ఆపాలని ప్రభుత్వాలను కోరారు. సామాజిక చైతన్యం పై అవగాహన ఉండాలి...స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కె భాస్కర్...గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా10 వ మహసభకు స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కె భాస్కర్ హజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు వైద్యం తోపాటు సామాజిక చైతన్యం పై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఆర్ఎంపి లకు స్పర్శ సామాజిక అధ్యయన వేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు....

ఐక్యంగా పోరాడుదాం... పంగా మల్లేశం రాజమౌళి..ఆర్ఎంపి వ్యవస్థ రోడ్డు న పడే పరిస్థితి నేడు దాపురించిందని ఐక్యంగా పోరాడకపోతే భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పంగా మల్లేశం స్టీరింగ్ కమిటీ మెంబర్ మిట్టపల్లి రాజమౌళి లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంసీ టిజిఎంసీ లు కలిసి సంయుక్తంగా మనపై చేస్తున్న దాడులను అరికట్టాలంటే ముందు మనమంతా ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని కోరారు. పరిమితికి మించి వైద్యం చేస్తున్నామనే సాకుతో మనపై వివిధ రూపాల్లో దాడులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ మహసభని విజయవంతం చేసిన ఆర్ఎంపిడబ్ల్యూఏ సభ్యులకు మహసభకు ఆర్థిక సహకరం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కె క్రిష్ణ మూర్తి రాష్ట్ర కమిటీ సభ్యులు ఐ నారాయణ రావు కొంగర గోపి బండి కొమరయ్య జిల్లా కొశాధికారి హసన్ ఉపాధ్యక్షులు జెడి మూర్తి షేక్ నాగుల్ మీరా మురహరి ఖాసీం మాధవరెడ్డి రహీం వెంకటరమణ అక్కినపల్లి నాగేశ్వరరావు పుల్లారెడ్డి గౌతమ్ బాలు కిషోర్ భాస్కర్






క్రిష్ణమోహన్ రమేష్ కాంతారావు కనకరావు శ్రీరాములు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బాధ్యులు పర్సగాని నాగేశ్వరరావు దావా సత్యనారాయణ ప్రచార కార్యదర్శి గండారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

–ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి

–టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్

–17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వాహకులు,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నా రనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయి జ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్

## టీజెఎ కార్యాలయంలో ఘనంగా సంబరాలు



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్‌కు ప్రప్రథమంగా స్థానం కల్పించినందుకుగాను శనివారం బుద్ధ భవన్‌లో గల అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అక్రిడిటేషన్ రాష్ట్ర కమిటీలో తమ అసోసియేషన్ కు ప్రప్రథమంగా స్థానం కల్పించినందుకు యూనియన్ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వేడుకలలో భాగంగా అసోసియేషన్ వ్యవస్థాపకుడు గౌరవనీయులు శ్రీ ఉప్పల లక్ష్మణ్ సార్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. రాష్ట్ర జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీలో అసోసియేషన్‌కు స్థానం సంపాదించేలా కృషి చేసిన గౌరిసాబ్, ఖలీల్ అహ్మద్ తదితర పెద్దలకు కేక్ తినిపించి అభినందనలు తెలిపారు. వారి నిరంతర శ్రమ, సంఘబలం ఫలితంగానే ఈ గౌరవం లభించిందని ఆయన వారి కృషిని ఎంతగానో కొనియాడారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు అసోసియేషన్‌లో భాగస్వాములమై ఉండటం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు జర్నలిస్టుల హక్కుల సాధనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఖమ్మం పట్టణంలో ఘనంగా వికాస్ పాఠశాల వార్షికోత్సవం..

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, ఖమ్మం జిల్లా దీ=రా పార్టీ అధ్యక్షులు శ్రీ తాత మధుసూదన్ గారు, ముప్వ శ్రీనివాస్ గారితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మీజ తాతా మధుసూదన్ గారు మాట్లాడుతూ: విద్యార్థుల జీవితంలో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమైనవని, ఇటువంటి వేడుకలు వారి ఆత్మవి శ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వార్షిక సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యాసంస్థ యాజమాన్యం విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల వారు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేసి శు





భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏదులాపురం చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

**-అధిక సీట్లు.. ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవి మాదిగలవే**
**-విలేకరుల సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కనకం జనార్ధన్ మాదిగ విజ్ఞప్తి**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
ఏదులాపురం చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయబడిందని, ఏదులాపురం మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ మాదిగలు నాలుగు సీట్లు గెలుచుకున్నారని, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులు గెలుపొందారని అధిక స్థానాలు దక్కించుకున్న మాదిగలకు చైర్మన్ పదవి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి జిల్లా కార్యదర్శి, ఖమ్మం రూరల్ మండల ఇన్చార్జి కనకం జనార్ధన్ మాదిగ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిట లోనూ, పాలేరు నియోజకవర్గంలోనూ జిల్లా లోను అటు రాష్ట్రంలోనూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకింగ్ జనాభా అత్యధికంగా ఉందని, రిజర్వేషన్ల ప్రాతిపదికన తమ సామాజిక వర్గానికి ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని, కానీ జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఆందోళనకరంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఎక్కువ స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు గెలుపొందారని అటువంటి వారికి కాదని మరొకరికి కట్ట పెట్టాలనే ప్రయత్నాలు మంచిది కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాదిగ సామాజిక వర్గం అక్కున చేర్చుకొని అండదండగా నిల్చారని, ఏ ఎన్నిక వచ్చిన, పార్టీకి ఎంత కష్టం వచ్చినా దశాబ్దాల తరబడి వెన్నంటే నిలిచారని అటువంటివారిని కాదని మరొక సామాజిక వర్గానికి ఇవ్వాలనే ప్రయత్నాలు మంచి పరిణామం కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని న్యాయబద్ధంగా మాదిగలకు దక్కే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల లోను, ఓటు బ్యాంకింగ్ లోను, జనాభా లోను మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులే విజయం సాధించారని అటువంటి వారికే చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. ఈ




సందర్భంగా ఎస్సీ ఉపకులం డక్కల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీ అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రిజర్వేషన్ల ప్రాతిపదికన మాదిగలకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దయతో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహా శివరాత్రి పరమ శివుడికి ఇష్టమైన రోజు అని,ఈ పండుగ నాడు భక్తజనకోటి చేసే పూజలు, భజనలు ,శివనామ స్మరణలతో శివాలయాలు మార్మోగుతాయని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భక్తులు లింగాభిషేకం, శివపంచాక్షరీ,అభిషేకాలు జరిపిస్తు ంటారని, ఉపవాసాలు ఉంటూ జాగరణ చేస్తారన్నారు.శివ పార్వతుల కల్యాణం జరిగే పరమ పవిత్రమైన రోజు అని చెప్పారు.చీకట్లు తొలగించి వెలుగులు నింపే పర్వదినంగా శివయ్య అనుగ్రహం పొందేందుకు భక్తులు ఈ పండుగను జరుపుకుంటారని ఎంపీ రవిచంద్ర వివరించారు.హరహర మహాదేవ,హరహర శంభోశంకర,ఓం నమః శివాయ అని జపిస్తూ ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు పొందుదామన్నారు.తెలంగాణ రాష్ట్రం, ప్రజలు పాడి పంటలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించాల్సిందిగా భోళాశంకరుడిని ఎంపీ వద్దిరాజు ప్రార్థించారు.



# భారత ఆహార సంస్థ అధికారికి సన్మానం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
భారత ఆహార సంస్థ నాణ్యత ప్రమాణాల అధికారి కటకం నాగరాజు శనివారం ఖమ్మం భారత ఆహార సంస్థ తనిఖీకి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీకాంత్ వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ముక్కుసూటిగా వ్యవహరించే నిజాయితీగా వ్యవహరించే అధికారిగా పేరుగాంచిన కటకం నాగరాజు ను కలవటం వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు .ఈ కార్యక్రమంలో భారత ఆహార సంస్థ అధికారులు దీప్లా నాయక్ పట్నాయక్ స్టెన్సిల్ వినోద్ కుమార్ శివానంద్ పుల్లారావు సమరసింహారెడ్డి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలలో పాల్గొన్న డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా స్థానిక పాండురంగాపురం సేవాలాల్ మహారాజ్ ఆలయం నందు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొని మాట్లాడారు . లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ . ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు . బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారు . ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేసి జాతి ఐక్యత కోసం ఎంతో కృషి చేశారు . మూఢనమ్మకాలు , మాంసాహారం మద్యం వంటివి దూరంగా ఉండాలని పశుసంపదను అభివృద్ధి చేయాలని తోటి వారిని గౌరవిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సమాజంలో గిరిజన జాతికి ఒక గౌరవం వన్నె తీసుకొచ్చిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి , మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , ఆత్మ కమిటీ చైర్మన దిరిశాల వెంకటేశ్వరరావు , నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి , ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మూడు బాల్ సింగ్ , ప్రధాన కార్యదర్శి మంగ్య నాయక్ , చక్రవర్తి నాయక్ , హతిరాం నాయక్ , మంగీలాల్ జాదవ్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి రాథోడ్ , ఉపాధ్యాయ సంఘాల రాష్ట్రనాయకులు బానోత్ వీరు నాయక్ , ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ , రామారావు , పాపాలాల్ , సీతారాం , దేవ్ సింగ్ , బాలాజీ కిషన్ రాథోడ్ , బన్సీలాల్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు .



# కంభంపాటి విజయంతో డివిజన్లో విజయోత్సవ ర్యాలీలు

- ఐదవ సారి జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన దుర్గకు సన్మానాలు
- బాణాసంచా పేలుళ్లతో సంబరాలతో కేరింతలు కొట్టిన అభిమానులు
- ముగ్గురు అన్నదమ్ములను పట్టు శాలవులతో ఘన సత్కారం





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 51 డివిజన్ నుండి విజయం సాధించిన కంభంపాటి దుర్గాప్రసాద్ ను అభిమానులు పట్టు శాలువలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాలను చాటుకున్నారు. ఆర్యవైశ్య పట్టణ మహాసభ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పెద్ద బజారు,చిన్న బజార్నే,నేతాజీ మార్కెట్,ఎంజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నోటిఫైడ్ ఏరియా కమిటీగా ఉన్న కొత్తగూడెం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన నాటినుండి నాలుగు సార్లు జరిగిన ఎన్నికల్లో కంభంపాటి దుర్గాప్రసాద్ ప్రజల అభిమానంతో గెలుపును వచ్చారు. ప్రతిసారి స్వతంత్ర అభ్యర్థి గానే విజయం సాధించటం జరుగుతోంది. మున్సిపాలిటీకి ఎన్నికల ప్రారంభమైన నాటి నుండి దుర్గాప్రసాద్‌కు ఏదో ఒక రాజకీయ పార్టీ నుండి బీఫామ్ తీసుకుని ఎన్నికలలో పోటీ చేయాలని ఆయా రాజకీయ పార్టీలు నాయకులు కోరుతున్నప్పటికీ తాను స్వతంత్ర అభ్యర్థిగానే ఎన్నికల్లో పోటీ చేస్తానంటూ ఆయా పార్టీల నాయకులు ఇచ్చినా అవకాశాన్ని సున్నితంగా సున్నితంగా తిరస్కరిస్తూనే ఎన్నికల బరిలో గెలుపు వచ్చారు. కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, సిపిఐ,బిఆర్ఎస్ పార్టీల తో పాటు ఇతర ప్రధాన పార్టీల నాయకులు సైతం తమ పార్టీ తరపున పోటీ చేయాలని కోరినప్పటికీ దుర్గాప్రసాద్ అంగీకరించకుండానే స్వతంత్ర అభ్యర్థిగా పోటీలోకి దిగారు. కంభంపాటిని ఓడించేందుకు రాజకీయ పార్టీలతో పాటు ఆయనకు రాజకీయంగా, వ్యక్తిగతంగా వ్యతిరేకించేవారు సైతం ఎంతగానో శ్రమించారని తెలుస్తోంది. అయినా కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా దుర్గాప్రసాద్ ఐదవ తప్ప అదే డివిజన్ నుంచి కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు. ఈ విజయాన్ని కాంక్షిస్తూ డివిజన్లోని ఆయన అభిమానులు, వ్యాపారులు, హమాలీ సంఘాల సభ్యులు దుర్గాప్రసాద్ తో విజయోత్సవ ర్యాలీ నిర్వహింప చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు దుర్గాప్రసాద్ ఓటమిపాలు చేసి తమ సత్తా చాటుకోవాలని అసత్య ఆరోపణలతో కరపత్రాలు సైతం ముద్రింప



చేసి రహస్యంగా ప్రతి ఇంటికి పంపించినప్పటికీ ఆయన గెలుపును ఎవరు ఆపలేకపోయారని పలువురు వ్యాఖ్యానించారు. 51 డివిజన్లో దుర్గాప్రసాద్ గెలుపుకు ఆయన సోదరులు ప్రముఖ వైద్యులు,డాక్టర్ రంగారావు, ప్రముఖ అపరాల వ్యాపారి రమేష్ కీలక పాత్ర పోషించారని చెప్పక తప్పదు. ఈ విజయోత్సవ ర్యాలీలో ఆర్యవైశ్య ప్రముఖులు అత్తులూరి ఉమామహేశ్వరరావు, మిట్టపల్లి పాండురంగారావు, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, కంభంపాటి సురేష్, అయిత ప్రకాష్, మంచి కంటి వెంకయ్య, వ్యాపారవేత్తలు పల్లపోతు శ్రీనివాస్, వందనపు సురేష్, వందనపు శ్రీధర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్లో మరిన్ని సదుపాయాలు కల్పించాలి

**– పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు డి వెంకటేశ్వరరావు, రవి**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఉద్యోగులు ,పెన్షనర్ లకు నగదు రహిత వైద్యం అందించటానికి నిన్న రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెల్త్ కార్డ్ ట్రస్ట్ ఏర్పాటు నిర్ణయం అనేది ఆహ్వానించదగ్గ పరిణామమని ,ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘ నాయకులు కొన్ని ముఖ్యమైన విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని భద్రాది కొత్తగూడెం పిఆర్‌టియుటీజీ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు డి వెంకటేశ్వరరావు,బి రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ట్రస్టులో ఉపాధ్యాయ, ఉద్యోగులు వాటా కూడా ఉంటుందని కావున తప్పనిసరిగా ఓపీలకు కూడా వర్తింప చేయాలన్నారు.రిఫరల్ ఆస్పత్రులను పెన్షనర్ను దృష్టిలో పెట్టుకొని జిల్లా, తాలూకా కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో పెంచాలని పేర్కొన్నారు. ఈ స్కీమును వెంటనే ఎయిడెడ్, కేజీబీవీ ,గురుకులం ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ,ఆశ్రమ పాఠశాల లో పనిచేస్తున్న సిఆర్టి లతోపాటు ఐఎఫ్ఎమ్ఐఎస్ ద్వారా జీతాలు పొందుతున్న వారికి వర్తింప చేయాలని వివరించారు.ఉపాధ్యాయ ,ఉద్యోగి ,పెన్షనర్ల ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే ఈ సొసైటీ మూలధనం కన్నా వైద్య ఖర్చులు ఎక్కువైనప్పుడు ప్రభుత్వమే భరించునట్లు పథకాన్ని రూపకల్పన చేయాలని పేర్కొన్నారు.ఈ ట్రస్ట్‌లో ఉన్న సొమ్మును ప్రభుత్వము ఇతర ఖర్చులకు ఉపయోగించరాదని తెలిపారు.ఉపాధ్యాయ ఉద్యోగి చెల్లింపు వాటాకు ఆదాయపన్ను మినహాయింపు కింద చూపుతూ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలలో కూడా చికిత్స చేయించుకునేటట్లు ఈ హెల్త్ స్కీము ను రూపొందించాలని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాలలో వివేకవర్ధని విజయభేరి

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ శుక్రవారం ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ మరియు ఐదవ సెమిస్టర్ ఫలితాలలో వివేకవర్ధని డిగ్రీ అండ్ పి.జి కళాశాల విద్యార్థిని,విద్యార్థులు యూనివర్శిటీ స్థాయి ర్యాంకులతో విజయదుంధుభి మోగించారు.మొదటి సెమిస్టర్ బి. ఎస్సి విభాగం నందు జి. అక్షిత (142264106) 9.52 ఎస్ జి పి ఏ, మోహిత శ్రీ సహస్ర (142264412) 9.44 ఎస్ జిపిఏ సాధించారు. ఐదవ సెమిస్టర్ నందు ఆర్తి కుమారి (1422433001) 9.44 ఎస్‌జిపిఏ , అఫ్సిభ (142243303) 9.31 ఎస్‌జి పి ఏ,మొదటి సెమిస్టర్ లో బి. కామ్ విభాగం నందు పి.సృజన వేణి (142262039) 9.08 ఎస్ జి పి ఏ, ఎండీ . హర్షియా సుల్తానా (142262019) 9.08 ఎస్ జి పి ఏ సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సి.ఈ.ఓ ఎం. చైతన్య కృష్ణ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ మొమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ సతీష్ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ మల్లేష్, కళాశాల డీన్ పి. సాయి కృష్ణ, ఏ.ఓ డి. ప్రవీణ్ అధ్యాపక బృందం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# వైజ్ఞానిక దృక్పథంతో నే మానవ ప్రగతి సాధ్యం

**విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, ప్రజా కవి జయరాజు**







సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్ )–వైజ్ఞానిక దృక్పథంతో నే మానవ ప్రగతి సాధ్యమని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్, ప్రజా కవి జయరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో విద్యార్థుల్లో ప్రకృతి ,రాజ్యాంగం, సైంటిఫిక్ టెంపర్ పట్ల అవగాహన కోసం సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్, ప్రముఖ ప్రజా కవి , కాళోజీ అవార్డు గ్రహీత జయరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రజా శాస్త్రవేత్త ప్రకృతిని వైజ్ఞానిక దృక్పథాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జనవరి 27 నుండి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్,నేచర్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వైజ్ఞానిక యాత్రని 27న సోమశిల లో ప్రారంభించి ఈ యాత్ర నేడు అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ కి రావటం రావటం సంతోషంగా ఉందన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్ ఉండటం లేదు. మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న మూఢ నమ్మకాలు కూడా వెంటనే ప్రయాణిస్తున్నాయని, వీటిని వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రశ్నించడం, ఆలోచించడం ద్వారా జ్ఞానం వస్తుందని, తద్వారా నిర్ణయాలు తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రమేష్ , శ్రీకాంత్, బాబురావు, లక్పతి, కన్ను శరీర,అవయవ దాన ప్రోత్సాహక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరిక్రిష్ణ , విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అలీ ,ప్రకృతి ఆశ్రమం కన్వీనర్ సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, సింగరేణి రిటైర్డ్ జిఎం రమేష్, బిక్కులాల్ , యోగా టీచర్ కొచ్చర్ల కమలా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డాకర్ల నిర్లక్ష్యం ఖరీదు యువకుడు నవీన్ ప్రాణం బలి

- అంబులెన్స్ లో ఎస్కార్ట్ లేకుండా హైదరాబాద్ కు రిఫర్ చేసారు
-ఊపిరాడక మార్గమధ్యంలోనే ప్రాణంవదిలిన వైనం
-సింగరేణి వైద్యం గొప్పలు ప్రచారానికే పరిమితం





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం సింగరేణి ప్రదార ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సింగరేణి ఉద్యోగి కుమారుడి ప్రాణం బలి అయింది. సింగరేణి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని ఎమర్జెన్సీ కేసులను సైతం హైదరాబాదులోని పెద్ద ఆసుపత్రుల్లో ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు యాజమాన్యం ప్రచారం చేయడం తప్ప కార్య రూపంలో శూన్యంగా కనిపిస్తుంది. కొత్తగూడెం 5 షాఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగి బాల నాగేశ్వరరావు కుమారుడు నవీన్ (29) స్థానిక వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శనివారం మరణించాడని ఆరోపణలు వస్తున్నాయి. మూడేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నవీన్ ను తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకుంటూ తనయుణ్ణి కాపాడుకునేందుకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. సింగరేణి అందిస్తున్న వైద్యంపై భరోసాతో డాక్టర్ల ప్రతి సూచనలు పాటిస్తూ వస్తున్న ఆ కుటుంబానికి వైద్యుల నిలువెత్తు నిర్లక్ష్యం షరాఘాతంగా మారింది. నవీన్ ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర కడుపుకోతకు గురైన ఆ కుటుంబంతో పాటు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సింగరేణి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. నవీన్ ఆరోగ్యం క్షీణించడంతో ఇక్కడి ప్రధాని ఆసుపత్రి నుంచి హైదరాబాద్ లో చికిత్స కోసం రిఫర్ చేశారు. ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో ఖమ్మం సమీపంలోని పల్లిపాడు వద్ద ఊపిరి ఆడక అంబులెన్స్ లోనే నవీన్ చాలా విషాదంగా మృతి చెందాడు. అత్యవసర పరిస్థితి ఉందని వైద్యులకు తెలిసినప్పటికీ ఆక్సిజన్ ఆపరేటర్స్ ఏర్పాటు చేయలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి తోడు అంబులెన్స్ లో ఏసీ కూడా పని చేయడం లేదని విమర్శలు. అసలే తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న నవీన్ వెంట కనీసం ఒక వైద్య చికిత్సలో తర్ఫీదు ఉన్న ఎస్కార్ట్ ను పంపించాల్సి ఉంది. బీటెక్ చదువుకున్న నవీన్ కు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నట్లు తెలుస్తోంది. దానికి తోడు బోన్ క్యాన్సర్ కూడా సంక్రమించినట్లు తెలిసింది. ఇతనికి కీమో చికిత్సలు కూడా పూర్తిస్థాయిలో అందాయి. ఎంతో కొంత కోరుకుంటున్నా దశలో హైదరాబాద్ వైద్యుల సూచన మేరకు హ్యూమానిటీ ఇంజక్షన్లు ఇవ్వాల్సిందిగా సింగరేణి వైద్యులకు సూచనలు చేసారని అయినప్పటికీ నిర్లక్ష్యం చేశారని, సచేమీరా ఆ ఇంజక్షన్లు చేయమని వైద్యులు తిరస్కరించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొడుకును ఎంతో గారాబంగా చూసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలలుగన్న తల్లిదండ్రుల ఆశలను సింగరేణి వైద్యులు తమ నిర్లక్ష్యంతో కడుపుకోతను మిగుల్చారని విమర్శలు వస్తున్నాయి. మూడేళ్లుగా చికిత్స తీసుకుంటున్న నవీన్ ఎంతో కొంత కోరుకుంటున్నారని తల్లిదండ్రులు చెప్తున్నారు. ఇలాంటి క్రిటికల్ కేసుల విషయంలో అంబులెన్స్ ఏర్పాటు శాస్త్రీయంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా చాలా నిర్లక్ష్యం చేశారని దీంతో యువకుడి ప్రాణాలు కోల్పోయాడని గుర్తింపు సంఘం నాయకులు వంగ వెంకట్ హుమాయున్ ఆరోపిస్తున్నారు. యువకుడి శవంతో సింగరేణి ఆసుపత్రి వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో వీరు మద్దతుగా నిలబడ్డారు. ఎమర్జెన్సీ కేసు విషయంలో అంబులెన్స్ లో సి ఆర్ పి తో పాటు ఆక్సిజన్ ఆన్ చేసి ఉంచాలని ఒక తర్ఫీదు పొందిన సిబ్బంది ఎస్కార్ట్ గా పంపించాల్సి ఉంటుందని నాయకులు వెల్లడిస్తున్నారు. స్థానిక వైద్యులు ఇవేమీ పట్టించుకోకుండా ఘోరమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని అందుకే యువకుడు నవీన్ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,కేంద్ర కౌన్సిల్ సభ్యులు హుమాయూన్, రాము, రాజేశ్వరరావు, నరేష్, మురళి, రవీందర్, శ్యామ్, పల్నాటి ప్రశాంత్, నాగయ్య, నితిన్, క్రిస్టఫర్, ఎర్రగాని కృష్ణ, ఓం, వాసు, మడిపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# చైర్మెన్ సీటులో మంచి వ్యక్తిని కూర్చోపెట్టాలి



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు పట్టణ అభివృద్ధి కోసం ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్ ల తో ఏర్పడబోయే పాలక మండలి చైర్మన్ పదవి నీ పార్టీ లో సీనియర్ కు,మంచి వ్యక్తికి ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందు అధికార ప్రతినిధి దోమల మహేష్ కోరారు. ఎందుకంటే ఎన్నికల ముందు చేరిన లిక్కర్ సిండికేట్ ముఠాకు చైర్మన్ పదవి ఇచ్చినట్లయితే ఇక ఇల్లందు పట్టణం లిక్కర్ పట్టణంగా మారి వార్డుకు వంద బెల్టు షాపులతో కళ కళలాడుతూ పేదప్రజల రక్తం తాగుతుందనీ అన్నారు.మీ పార్టీకి మెజారిటీ ఇచ్చి మీ హామీలను నమ్మిన ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తే ఇదివరకే హెచ్చరించడం జరిగింది. బీజేపీ ప్రజా పోరాటం చేస్తుందని, మాకు తెలుసు ఎన్నికల వరకు సిండికేట్ కాదని, రాజకీయ సమీకరణాలు మారి సిండికేట్ మాఫియా కు లొంగి నిర్ణయం తీసుకుంటే మాత్రం స్థానిక ఎమ్మెల్యే కు తీవ్ర రాజకీయ నష్టం జరుగుతుందని బీజేపీ విజ్ఞప్తి చేసింది.సిండికేట్ మాఫియా ను బీజేపీ వ్యతిరేకిస్తుందనీ,ఇప్పుడు ఎలా నడుస్తున్నాయో వైన్ షాప్ లు అలాగే ఉండాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నూతన సిఎండి నీ కలిసిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో శనివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నియమించిన బుద్ధప్రకాష్ జ్యోతిను సింగరేణి ప్రధాన గుర్తింపు సంఘమైన ఏఐటియుసి అనుబంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కందికట్ల వీరభద్రయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య మరియు షేక్ బాజీ సైదా, తదితరులు పాల్గొన్నారు.

